క్లుప్తంగా

తుంపర వర్షం

సిరిసిల్ల: జిల్లా వ్యాప్తంగా బుధవారం తుంపర వానలు పడ్డాయి. అత్యధికంగా ముస్తాబాద్‌లో 4.7 మిల్లీ మీటర్ల వర్షం పడగా రుద్రంగిలో 1.1, చందుర్తిలో 4.5, వేములవాడ రూరల్‌లో 1.9, బోయినపల్లిలో 2.6, వేములవాడలో 1.3, ఎల్లారెడ్డిపేటలో 2.4, గంభీరావుపేటలో 1.9, తంగళ్లపల్లిలో 2.4, ఇల్లంతకుంటలో 1.1 మిల్లీ మీటర్ల వర్షం పడింది. సిరిసిల్ల, కోనరావుపేట, వీర్నపల్లి మండలాల్లో వర్షం పడలేదు.

అప్రమత్తంగా వ్యవహరించాలి


అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక శాఖ అధికారి అనిల్ కుమార్

వేములవాడఅర్బన్: అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని వేములవాడ అగ్నిమాపకశాఖ అధికారి అనిల్‌కుమార్ సూచించారు. వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్‌లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యులకు, సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై బుధవారం అవగాహన కల్పించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య, వైద్యులు సంతోష్‌చారి, అగ్నిమాపక శాఖ లీడింగ్ ఫైర్ మాన్ రాజేంద్రప్రసాద్ తదితరులు ఉన్నారు.

మహిళలకు కుట్టుశిక్షణ

ఎల్లారెడ్డిపేట: మండలంలోని వెంకటాపూర్ అర్బన్ పార్క్‌లో మహిళలకు కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డి బుధవారం తెలిపారు. నెల రోజుల పాటు మహిళలకు కుట్టుశిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు నెలకు రూ.9,500వేలు, రూ.2వేల బోనస్ ఇస్తామన్నారు. ఆసక్తి ఉన్న మహిళలు ఈనెల 10న గ్రామ పంచాయతీ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహిళల ఆర్థికాభివృద్ధికే సంఘాలు


కనగర్తిలో ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు

కోనరావుపేట: మహిళల ఆర్థిక ఎదుగుదలకు మహిళా సంఘాలు తోడ్పాటునందిస్తున్నాయని ఐకేపీ ఏపీఎం రాకేష్ అన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మల్కపేట, కనగర్తి, సుద్దాల, నిమ్మపల్లి, నిజామాబాద్, కోనరావుపేటలో గ్రామైఖ్య సంఘాలతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల గురించి వివరించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సీసీలు జనార్దన్, శ్రీదేవి, అన్ని గ్రామాల వీవోలు, సీఏలు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు


హాజరైన చల్మెడ లక్ష్మీనర్సింహారావు

వేములవాడఅర్బన్: పట్టణానికి చెందిన టాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోచమ్మ, మైసమ్మ తల్లి అమ్మవార్లకు బుధవారం ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. బీఆర్‌ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో రామతీర్థపు రాజు, గజానందరావు, క్రాంతి కుమార్, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, నరాల శేఖర్, గోలి మహేశ్, నరాల దేవేందర్, నీలం శేఖర్, కొండ కనకయ్య, కొండ నర్సయ్య, వాసాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

మరమ్మతుకు చెత్త సైకిళ్ల తరలింపు

సాక్షి ఎఫెక్ట్..

గంభీరావుపేట: మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలో చెత్త సైకిళ్లు తుప్పుపట్టిపోతున్నాయి. వాటిని పట్టించుకునే వారు కరువయ్యారు. దీనిపై బుధవారం ప్రచురితమైన కథనానికి ఎంపీడీవో రాజేందర్ స్పందించారు. డ్రైనేజీలో పడి ఉన్న చెత్త సైకిళ్లను రిపేర్ చేయించాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. వాటిని ట్రాక్టర్‌లో మరమ్మతు కోసం తరలించారు.

డ్రంకెన్ డ్రైవ్

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని విగ్రహాల మలుపు వద్ద బుధవారం పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. మద్యంతాగి వాహనాలు నడిపిన వాహనదారులకు జరిమాన విధించారు. ఏఎస్సై రవీందర్ మాట్లాడుతూ... మద్యంతాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు. పోలీస్ సిబ్బంది ఉన్నారు.

నెత్తిన బోనం.. గోరింటాకు సంబరం


సిరిసిల్ల టౌన్: ఆర్యవైశ్య భవనంలో గోరింటాకు వేడుక

సిరిసిల్లటౌన్/గంభీరావుపేట : ఆషాఢమాసం సందర్భంగా సిరిసిల్ల ఆర్యవైశ్య మహిళలు బోనాలు, గోరింటాకు పండుగ సంబరాలు నిర్వహించారు. బుధవారం స్థానిక పాతపోచమ్మ ఆలయంలో మహిళలు బోనాల మొ క్కులు చెల్లించుకున్నారు. ఆర్యవైశ్య భవనంలోని వాసవి కణ్యకా పరమేశ్వరీ ఆలయంలో గోరింటాకు వేడుకలు జరిపారు. ఎల్లంకి వాణి, అల్లాడి సరస్వతి, బుడిమె పద్మలత, గౌరిశెట్టి పద్మలత, కట్కం సత్తయ్య, అల్లాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. 34వ మాజీ కౌన్సిలర్ దార్ల కీర్తనసందీప్ ఆధ్వర్యంలో పోచమ్మతల్లి, బంగారు మైసమ్మతల్లి బోనాలు తీశారు. గంభీరావుపేట మండలకేంద్రంలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఆషాఢ మాసం సందర్భంగా మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించారు. అలాగే గ్రామదేవతలకు పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. పభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో గోరింటాకు సంబురాలు నిర్వహించారు.


సిరిసిల్ల టౌన్: బోనాలతో మహిళలు


గంభీరావుపేట: బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

ప్రజాపాలన చేతకాక విమర్శలు

- రేవంత్‌రెడ్డి, బండి సంజయ్‌లకు సమస్యలపై అవగాహన లేదు
- కేసీఆర్, కేటీఆర్‌లను బదనాం చేయడమే పని
- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య


మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, బీఆర్‌ఎస్ నాయకులు

సిరిసిల్ల: సీఎం రేవంత్‌రెడ్డికి, కేంద్ర మంత్రి బండి సంజయ్‌లకు ప్రజాసమస్యలపై అవగాహన లేక, ప్రజాపాలన చేతకాక బీఆర్‌ఎస్ నాయకులను విమర్శిస్తున్నారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులతో కలిసి బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఎన్నడూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాడని, అనుకోకుండానే బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవి దక్కించుకుని కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులను బూతులు తిట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారు. పదేండ్ల పాలనలో కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపారని, జాతీయస్థాయి గుర్తింపు పొందారని వివరించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో పనిచేస్తున్న ఏ ఒక్క నాయకుడికి ప్రజాసమస్యలపై పట్టింపులేదన్నారు. ప్రజాపాలన పేరుతో అధికారం చేపట్టి ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు పెడుతూ పొద్దుగడుపుతున్నారని విమర్శించారు. రైతు సమస్యలపై దమ్ముంటే కేసీఆర్, కేటీఆర్ ఎవరైనా చర్చకు రావాలని రేవంత్‌రెడ్డి సవాల్ విసిరి ఢిల్లీకి పారిపోయాడని ఎద్దేవా చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్‌ఎస్ నాయకులు న్యాలకొండ రాఘవరెడ్డి, కుంభాల మల్లారెడ్డి, బండ నర్సయ్యయాదవ్, ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్, మ్యాన రవి, గడ్డం భాస్కర్, కంచర్ల రవిగౌడ్, సాయికిరణ్, అఫ్రోజ్, అజ్జు, జోషల్ పాల్గొన్నారు.

జీవన స్థితిగతులపై సర్వే


సర్వే చేస్తున్న జాతీయ గణాంకాశాఖ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ ఉద్యోగులు

వేములవాడ: ప్రజల జీవన స్థితిగతుల్లో భాగంగా జాతీయ గణాంక అధికారులు బుధవారం వేములవాడలో సర్వే ప్రారంభించారు. జాతీయ గణాంక అధికారి గుర్రం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన పట్టణాలు, గ్రామాల్లో ఉపాధి, స్థితిగతులపై సర్వే చేపట్టారు. 12 కుటుంబాలను ఎంపిక చేసి మూడు నెలలపాటు నెలకోసారి పూర్తి సర్వే చేసి వివరాలను నమోదు చేస్తామని తెలిపారు. కమిషనర్ అన్వేశ్, మేనేజర్ సంపత్‌రెడ్డి, తహసీల్దార్ విజయప్రకాశ్‌రావు, ఎంపీఎస్‌వో తిరుపతి, మున్సిపల్ బిల్ కలెక్టర్లు జ్యోతి, శ్రీనివాస్ ఉన్నారు.

వీఆర్‌ఏ వారసులకు ఉద్యోగాలివ్వాలి

సిరిసిల్ల అర్బన్: వీఆర్‌ఏ వారసులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని వీఆర్‌ఏ వారసులు డిమాండ్ చేశారు. పట్టణంలోని కలెక్టరేట్ ఎదుట బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జీవో 81, 85 ప్రకారం వీఆర్‌ఏ వారసులకు ఉద్యోగాలు వస్తాయని ఆశతో ఎదురుచూస్తున్నామన్నారు. ఇక్కడ కోరెం రమేశ్, పిట్ల రవి, నిమ్మల బాలరాజు, అనిల్, ఆగయ్య, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

సన్నాహక సదస్సును విజయవంతం చేయాలి


సమావేశంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

సిరిసిల్ల అర్బన్ : ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 27న సిరిసిల్లలో నిర్వహించే సన్నాహక సదస్సును విజయవంతం చేయలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి పుట్ట రవి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, వీహెచ్‌పీఎస్ అనుబంధ సంఘాల జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు పింఛన్ పెంపుపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలుచేయలేదన్నారు. ఈ సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరవుతారన్నారు. అనంతరం వికలాంగుల పోరాట సమితి హడక్ కమిటీని నియమించినట్లు తెలిపారు. కన్వీనర్‌గా చెడిమెల శోభారాణి, కోకన్వీనర్‌గా కత్తెరపాక రవీందర్, తలారి సురేశ్, పురుషోత్తంరావును నియమించినట్లు పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు గుండా థామస్, ఆవునూరి ప్రభాకర్, చంద్రమౌళి, భిక్షపతి, రాజశేఖర్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

పట్టుబడిన వాహనాలకు వేలం

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో వివిధ నేరాల్లో పట్టుబడిన వాహనాలకు గురువారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ బుధవారం తెలిపారు. పట్టుబడిన వాహనాలకు ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం ఏర్పాటు చేసినట్లు, ఆసక్తి ఉన్నవారు వేలంపాటలో నేరుగా పాల్గొనే అవకాశం ఉందన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బీఎల్‌వోలకు శిక్షణ



ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని రైతు వేదికలో బుధవారం మండలంలోని పలు గ్రామాల బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఓటరు జాబితా, కొత్త ఓటర్ల నమోదు, తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్ గుర్రం సందీప్‌రెడ్డి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎంఏ ఫారుక్, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, తదితరులు, పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాల్లో సంబురాలు


గంభీరావుపేట: సంబరాల్లో పాల్గొన్న మహిళలు

గంభీరావుపేట: మండలంలోని పలు గ్రామైక్య సంఘాల్లో బుధవారం సంబరాలు నిర్వహించారు. గతేడాది సాధించిన అభివృద్ధి, ప్రగతి, స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, రుణాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సముద్రలింగాపూర్, రాజేశ్వర్‌రావునగర్ గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఏపీఎం సుదర్శన్, సీసీ వనిత తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె విజయవంతం

ముస్తాబాద్: కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక చట్టానికి వ్యతిరేకంగా చేపట్టిన జాతీయ సార్వత్రిక సమ్మె మండలంలో బుధవారం విజయవంతమైంది. బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు, ప్యాకర్లు సమ్మెలో పాల్గొన్నారు. బీడీ పరిశ్రమ బంద్ పాటించారు. అనంతరం సమస్యలపై తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, నాయకులు బాల్‌రెడ్డి, దేవరాజు, శ్రీనివాస్, ఆంజనేయులు, నాగభూషణం, ప్రకాశ్, రమేశ్, విజయ, రజిత, యాదమ్మ, సంధ్య, లావణ్య, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

నియామకం


తోట శేఖర్

వేములవాడ: వేములవాడ రూరల్ మండలం బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులుగా తోట శేఖర్, వనపర్తి పర్శరాంను జిల్లా అధ్యక్షుడు రెడ్డవేణి గోపి, మండల అధ్యక్షుడు పరమేశ్ బుధవారం నియమించారు. ఉపాధ్యక్షులుగా పల్లికొండ నారాయణ, లింగంపల్లి కుంటయ్య, పంచెరుపుల విజయ, గుంటి వంశీకృష్ణ, కార్యదర్శులుగా గుమ్మడి శ్రీనివాస్, చిందం కుమార్, పొన్నం మేఘన, మంద రాజేందర్, కోశాధికారిగా ఆవులూరి మర్య, సోషల్ మీడియా కన్వీనర్‌గా చింతకుంట గౌతమ్‌ను నియమించారు.

వేతనాలు ఇప్పించండి


ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

వేములవాడరూరల్: ఉపాధిహామీ పనుల్లో తమకు మూడునెలలుగా వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నామని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఫీల్డ్ అసిస్టెంట్లు వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం హామీలు ఇచ్చి మరిచిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేసేలా రాబోయే మంత్రివర్గ విస్తరణలో సీఎం దృష్టికి తీసుకెళ్లాలని ఆయనను కోరారు. దీనికి స్పందించిన ప్రభుత్వ విప్ సీఎం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. జిల్లా అధ్యక్షుడు నేదూరి మధు, ప్రధాన కార్యదర్శి ఆవునూరి వెంకటేశ్, ప్రచార కార్యదర్శి పసుల శేఖర్, సంయుక్త కార్యదర్శి నరేశ్, ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రీనివాస్, నారాయణ, తదితరులున్నారు.

మేస్త్రీ ఆత్మహత్యాయత్నం

ఎల్లారెడ్డిపేట: ఆంధ్ర ప్రాంతం నుంచి 20 ఏళ్ల క్రితం ఎల్లారెడ్డిపేటకు వలస వచ్చి తాపీమేస్త్రీగా స్థిరపడ్డ యనమల యేసు(52) బుధవారం గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ప్రకాశం జిల్లా రాజంపల్లికి చెందిన యనమల యేసు ఎల్లారెడ్డిపేటలో భవన నిర్మాణ పనులు చేస్తున్నాడు. అప్పులబాధతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డట్లు తెలిసింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

ఇల్లంతకుంట: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎస్సై సిరిసిల్ల అశోక్ అన్నారు. బుధవారం రహీంఖాన్‌పేట ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు క్రీడాదుస్తులు పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగాధర్, గడ్డమీది శ్రీనివాస్, రాజశేఖర్, శ్రీనివాస్, గుండ పరశురాం, రవి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

నివాళి

సిరిసిల్ల అర్బన్ : జర్నలిస్ట్ ప్రసాద్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా బుధవారం పట్టణంలోని వస్త్ర వ్యాపార సంఘ భవనంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం 143 జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా ఆధ్వర్యంలో ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఇక్కడ టెమ్జూ అధ్యక్షుడు ఇరుకుల ప్రవీణ్, జిల్లా కార్యదర్శి సామల గట్టు, మహమ్మద్ అజీమ్, రాపెల్లి సంతోష్, ప్రవీణ్, ప్రసాద్‌రెడ్డి, వెంగళ శ్రీనివాస్, మోర శ్రీకాంత్, రెడ్డి రాజశేఖర్, సాగర్, మధు, తదితరులున్నారు.



కోనరావుపేట: మండలకేంద్రంలో పాఠశాలకు వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. ఇదే పాఠశాలకు ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులతోపాటు అంగన్‌వాడీ కేంద్రానికి చిన్నారులు వెళ్తుంటారు. రోడ్డంతా బురదమయంగా మారడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
శంకర్‌రెడ్డి, ప్రత్యేకాధికారి, ఎంపీడీవో సెల్ : 9989930734

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

ప్రజాదరణ చూసి ఓర్వలేకే ఆరోపణలు


మాట్లాడుతున్న చక్రధర్‌రెడ్డి

గంభీరావుపేట: కాంగ్రెస్‌కు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక, బీఆర్‌ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ కో కన్వీనర్ కనిమినేని చక్రధర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతుల, యువత తదితర అంశాల గురించి శాసనసభలో ప్రతిపక్షనాయకునితో చర్చించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉనికి కోసం పాకులాడుతూ హంగామా చేస్తున్నారన్నారు. సీఎం రేవంత్, ప్రభుత్వంపై అవాకులు చెవాకులు పేలితే నియోజకవర్గంలో తిరగనివ్వమన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, నాయకులు రాగుల అంజిరెడ్డి, రాంచంద్రారెడ్డి, పిట్ల వెంకటి, రాజనర్సు, అంజన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో ఇళ్లు నిర్మించుకోండి


బండలింగంపల్లిలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న చక్రధర్‌రెడ్డి

ఎల్లారెడ్డిపేట: ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంను పేదలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ కనిమేని చక్రధర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బండలింగంపల్లిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను చక్రధర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్మాణంలో ఉన్న ఇళ్లను సకాలంలో పూర్తి చేయాలన్నారు. అర్హులైన వారు ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్తపల్లి నర్సింలు, మాజీ ఎంపీపీ అంజన్‌రావు, ఏఎంసీ డైరెక్టర్ జంగ అంజిరెడ్డి, విజయ్‌రెడ్డి తదితరులున్నారు.

పీఆర్సీ వెంటనే అమలు చేయాలి


సభ్యత్వ నమోదు చేస్తున్న ఉపాధ్యాయులు

కోనరావుపేట: ఉద్యోగ ఉపాధ్యాయులకు పీఆర్సీ వెంటనే అమలు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు అన్నారు. మండలంలో టీఎస్‌యూటీఎఫ్ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అన్ని పాఠశాలలు సందర్శించి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల తో చర్చించి అందరికీ ఆమోదయోగ్యమైన ఫిట్‌మెంట్‌తో వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండమనేని మహేందర్ రావు, మండల అధ్యక్షుడు గాలిపల్లి సంతోష్, ఎంఎస్‌టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి శ్రీనివాస్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు మానుకోవాలి


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఇల్లంతకుంట: కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అసత్య ఆరోపణలు మాట్లాడుతున్నారని రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి పాశం రాజేందర్ రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అధికారంలో ఉండి నియోజకవర్గ అభివృద్ధి రసమయి పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. అసత్యపు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కే భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రమణరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, మామిడి రాజు, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం


కోనరావుపేటలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

కోనరావుపేట: మండలకేంద్రంలో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూజం కార్తీక్, ఇట్టిరెడ్డి గణేశ్, పాక చరణ్, చల్ల అభినయ్ విద్యార్థులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: పట్టణంలోని వివేకానంద జూనియర్ కళాశాల ప్రాంగణంలో జాతీయ విద్యార్థి దినోత్సవం (ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం) వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూర్వ ఏబీవీపీ నాయకులు మంద రాజేందర్ హాజరై మాట్లాడారు. రానున్న రోజుల్లో విద్యార్థి పరిషత్‌లో అధిక సంఖ్యలో విద్యార్థులు సభ్యత్వాలు తీసుకోవాలన్నారు. గంగిపల్లి స్వామి, ఏబీవీపీ నాయకులు చింతలకోటి వికాస్ గౌడ్, అరవింద్, వంశీ, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు. ఇల్లంతకుంట: ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏబీవీపీ విద్యార్థి సంఘం నాయకులు మొక్కలు నాటారు.